# శ్రీమతి వారణాసి నాగలక్ష్మి



## బాల్యం, చదువు:

నా పుట్టుక అమ్మ పుట్టిల్లైన నర్సాపురంలో జరిగినా శైశవదశనుంచి కౌమారం వరకు, ఆటపాటలు చదువుసంధ్యలూ అన్నీ కృష్ణాజిల్లా నూజివీడులోనే. అమ్మానాన్నలు శ్రీమతి పార్వతి, శ్రీ ఎం. రామకృష్ణశాస్త్రి. బి.ఎస్సీ. వరకూ నూజివీడు ధర్మ అప్పారావు కళాశాలలో చదివాను. తరువాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీనుంచి కెమిస్ట్రీలో ఎమ్.ఎస్సీ, ఎమ్.ఫిల్ చేశాను. మల్టీ మీడియాలో కూడా కొంత ప్రవేశం ఉంది.

## వివాహం:

ఇ.ఎన్.టి సర్జన్ వి.ఎస్. శర్మ గారితో

## పిల్లలు:

జయంత్, వర్షిణి

## కథా రచన:

1980 లో మొదటి కథ 'పాప ఫలాంత వైభవం' ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురితమైంది. తరువాత వనిత, ఆంధ్రజ్యోతి, స్వాతి, నవ్య, రచన, ఆంధ్రభూమి, భూమిక, స్వప్న, నది వంటి వార, మాసపత్రికలలో నా కథలూ, కవితలూ ప్రచురితమయాయి.

## ఇతర వ్యాపకాలు:

**చిత్రలేఖనం:** ఊహ తెలిసినప్పటినుంచి రంగులతో, గీతలతో, గీతాలతో నేస్తం.

ఎక్కడా నేర్చుకోలేకపోయాను గాని చిత్రలేఖనం అంటే చాలా ఇష్టం. చిత్రకారిణిగా అనేక బహుమతులు లభించాయి. 'ఆంకాలజీ ఆన్ కాన్వాస్' అంతర్జాతీయ పోటీలో 'బ్లూస్ అండ్ బ్లూమ్స్" చిత్రం ఎన్నిక కాబడి రాయల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, లండన్‌లో ప్రదర్శించబడడం ఒక మరపురాని అనుభూతి.

**లలిత గీతరచన:** సిలికానాంధ్ర వారు , ఆటా వారు నిర్వహించిన పాటల పోటీల్లో బహుమతులు లభించాయి. నా లలిత గీతమాలిక, 'వాన చినుకులు' పాటల పుస్తకానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నుంచి సాహితీపురస్కారం లభించింది. హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవం సందర్భంగా స్వాగత నృత్యగీతంగా నా పాట 'స్వాగతం.. శుభ స్వాగతం' ప్రదర్శించబడింది. భార్గవీరావు గారితో కలసి రచించిన 'ఊర్వశి' నృత్యనాటిక భాగవతుల సేతురామ్ గారి అధ్వర్యంలో లలిత కళాతోరణంలో ప్రదర్శించబడింది.

## అవార్డులూ, రివార్డులూ:

2009: తెలుగు కథ శత వార్షికోత్సవాల సందర్భంగా సి.పి.బ్రౌన్ మరియు స్వాతి స్వపరివారపత్రిక వారు నిర్వహించిన పోటీల్లో 'ప్రగతి ఫలాలు' కథ కు సాధారణ బహుమతి.

2008: ఉగాది కథల పోటీలో ఆంధ్రభూమి నుంచి 'చిన్నబోదా చిన్ని ప్రాణం' కథకూ, ఆటా దశమ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో 'బృంద గాన సంబరం' గీతానికీ మొదటి బహుమతులు. న్యూ జెర్సీ 'తెలుగు జ్యోతి' వారి నుండి 'కథ కోసం కారా మాస్టారు' వ్యాసానికి రెండవ బహుమతి.

2007: కౌముది వెబ్ మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'అమృతాన్ని సాధించు' కథ కు మొదటి బహుమతి.

2005: ‘వాన చినుకులు’ పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం నుండి ‘సాహితీ పురస్కారం’, ‘ఆలంబన’ కథాసంపుటికి శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి గారి నుండి ‘శ్రీమతి అబ్బూరి రుక్మిణమ్మ’ పురస్కారం. సిలికానాంధ్ర నుండి ఉగాది కథల పోటీలో ’ఆసరా’ కథకు మూడవ బహుమతి.

2004: సిలికానాంధ్రనుండి జానపద గీత రచనల పోటీలో ‘కొండమల్లి’ గీతానికి కన్సొలేషన్ బహుమతి.

2003: సిలికానాంధ్ర నుండి లలితగీత రచనల పోటీలో ‘మురిసిన మనసు’ గీతానికి రెండవ బహుమతి.

## చివరగా నా మాట:

డా. సి. నారాయణరెడ్డి గారు, శ్రీమతి అబ్బూరి ఛాయదేవి గారు, కథల మాస్టారు శ్రీ కాళీపట్నం రామారావు గారు వంటి ప్రముఖుల ప్రశంసలు, ప్రోత్సాహం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మంచి సాహిత్యానికి చక్కని ఆదరణ ఎప్పటికీ లభిస్తుందని, ఈ తరం పిల్లలు కూడా తెలుగు సాహిత్యం చదివి అందులోని మంచిని స్వీకరిస్తారని ఆశిస్తాను.